## ఎంటెక్ స్పాన్సర్డ్ కేటగిరీలో ప్రవేశాలు రేపటి నుంచి

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూహెచ్ మూడు అనుబంధ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఎంటెక్ స్పాన్సర్డ్ కేటగిరీలోని కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 18 నుంచి 20 వరకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి వర్సిటీ ప్రవేశాల విభాగంలో స్పాట్ ప్రవేశాలు ఉంటాయని డైరెక్టర్.డాక్టర్ బి.బాలునాయక్ తెలిపారు. మొత్తం 13 విభాగాల్లో 33 ప్రత్యేకతల్లో జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌తో పాటు సుల్తాన్‌పూర్, జగిత్యాల కళాశాలల్లో మొత్తం 198 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవేశానికి అర్హత, ఫీజు, ఇతర వివరాలు వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు స్పాట్ ప్రవేశాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని విజ్ఞప్తి చేశారు.

## ఐసెట్ కౌన్సెలింగ్‌కు 530 మంది హాజరు



ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న ఉద్యోగులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో మంగళవారం జరిగిన ఐసెట్ కౌన్సెలింగ్‌కు 530మంది విద్యార్థులు హాజరయ్యారు. విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ పర్యవేక్షణలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5వరకు ఉద్యోగులు విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలించి రసీదులు అందజేశారు. మొత్తం 550మందికిగాను 20 మంది గైర్హాజరయ్యారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**నెహ్రూసెంటర్, న్యూస్‌టుడే:** సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ పట్టణ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి సీఐ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చరవాణి వినియోగం తగ్గించాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రిన్సిపల్ ఎ.బలరాంనాయక్, ఎస్సైలు అశోక్, భవాని, ఆచార్యులు, విద్యార్థులు పోలీస్ సిబ్బ...

ABN ఆంధ్రజ్యోతి

...ౌ, డిన్నర్, వైద్య పరీ... ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

### ...ైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- మానుకోట టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి

...మహబూబాబాద్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరా... లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి అన్నా... మహబూబాబాద్ జేఎన్‌టీయూ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలలో మంగ...రం సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భం... హాజరైన సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ...డాలని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసి ...త స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ ...రాంనాయక్, ఎస్సై అశోక్ పాల్గొన్నారు.

మోడల్ స్కూలో నమూనా ఎని.కలు

# New schedule for minority institutions

DC CORRESPONDENT
HYDERABAD, SEPT. 16

The Telangana Minorities Residential Educational Institutions Society (TGMREIS) has issued a revised day schedule for all its schools and junior colleges. The circular, released on Tuesday, directs principals to follow new timetable on all working days, while holidays and weekend schedules remain unchanged.

The revised schedule now lays out activities from 5 am to 9.15 pm, including time for study hours, physical fitness, classes, meals, sports and supervised evening sessions.

- THE TELANGANA State United Teachers Federation welcomed the move and thanked minorities welfare minister Adluri Laxman Kumar for the decision.

- LEADERS SAY teachers and students had struggled since July 2024, when G.O. No. 16 introduced uniform school timings across all gurukul institutions.

Teachers described this as a relief compared to the earlier arrangement, which they said was impractical for both staff and students.

The Telangana State United Teachers Federation (TSUTF) welcomed the move and thanked minorities welfare minister Adluri Laxman Kumar for the decision.

TSUTF leaders recalled that the demand for change was raised consistently over the past year. Meetings were also held with child psychologists, teacher associations and student unions. Delegations met former Chief Secretary A. Santhi Kumari and later ministers of minority and welfare departments to press the issue. TSUTF president E. Venkat and general secretary Chava Ravi said the change was the result of continued struggle and collective pressure.

They added that other gurukul societies in the state should also issue similar orders without delay.

సాక్షి

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు, యువకులు ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని టౌన్ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మొబైల్‌తోనే 80శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. సైబార్ నేరాలకు మోసపోయినట్లయితే వెంటనే 1930 ఫోన్ నంబర్‌కు, 100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బలరాం నాయక్, ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
17 Sep 2025 - Page 7

# సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలి

చరవాణిని అవసరం ఉన్నంతవరకే ఉపయోగించుకోవాలి

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలంటే విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదవాల్సిందే

ఆన్లైన్ గేమ్స్ తో విద్యార్థుల బంగారు భవిష్యత్తును చిత్తు చేసుకోవద్దు

అవగాహన సదస్సులో టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి వెల్లడి



అరుణప్రభ 16 సెప్టెంబర్ మహబూబాబాద్ అర్బన్ : మానుకోట జిల్లా కేంద్రంలోని మంగళవారం స్థానిక జె ఎన్ టి హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబబాద్ సీఐ మహేందర్ రెడ్డి మరియు ఎస్సై అశోక్ పాల్గొన్నారు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ బలరాం నాయక్ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి సిఐ మహేందర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి ఎలాంటి జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలో సూచనలు చేయడం జరిగింది అలాగే ఈ వయసులో విద్యార్థిని విద్యార్థులకు చెడు ఆలోచనలు రావడం సహజమని వాటిని నివారించడానికి చదువుపై శ్రద్ధ వహించాలని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలంటే కష్టపడి చదవాల్సిందేనని చరవాణిని అవసరం ఉన్నంతవరకే ఉపయోగించుకోవాలని ప్రస్తుత కాలంలో ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్ యాప్స్ తో



ప్రమాదమని తెలియని లింకులు ఓపెన్ చేస్తే అనర్థాలు సంభవిస్తాయని విద్యార్థులకు ఇటీవల కాలంలో జరిగిన కొన్ని సంఘటనల గురించి సీఐ వివరించారు అదేవిధంగా ఎస్సై అశోక్ మరియు భవాని మాట్లాడుతూ మొబైల్ ఫోన్ అప్లికేషన్స్ వినియోగించడంలో జాగ్రత్తలు తెలియపరిచారు కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16(జనంసాక్షి): మహబూబాబాద్ పట్టణంలోని జెఎన్‌టియు హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో విద్యార్థులు ఎక్కువగా ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్టులు, ఓటిపిలు మెదలగు ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని తెలియపరచినారు. అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల యాజమాన్యంతో పాటు సుమారు 300 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు మహబూబాబాద్ టౌన్ ఎస్సై అశోక్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

